6) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1) మెస్సర్స్ వరలక్ష్మి స్లేట్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ : శ్రీ గ్రంధిసాల వెంకట వరప్రసాద్ గుప్త, సర్వే నెం.1174/2బి, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఒంగోలు రోడ్డు, మార్కాపూర్, ప్రకాశం జిల్లా-523316. 2) శ్రీ గ్రంధిసాల వెంకట వరప్రసాద్ గుప్త, తండ్రి. రామ లక్ష్మయ్య, 10/331/బి, విజయలక్ష్మి వీధి, మార్కాపూర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523316. 3) శ్రీమతి గ్రంధిసాల కరావతి, భర్త. వెంకట వర ప్రసాద్ గుప్త, 10/331/బి, విజయలక్ష్మి వీధి, మార్కాపూర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523316.

బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ.1,40,45,644/- (అక్షరాల ఒక కోటి నలభై లక్షల నలభై ఐదు వేల ఆరు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) వర్తింపదగు వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూరు వడ్డీ, కాస్ట్స్ మరియు ఖర్చులతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు

ఆస్తి నెం.1 : ప్రకాశం జిల్లా, మార్కాపూర్, [illegible] సాయి గుడి దగ్గర, విజయలక్ష్మి వీధి, డి.నెం.10-331బి, సర్వే నెం.326/1ఎ వద్ద గల 144.56 చ.గ.లు విస్తీర్ణంలోని (ప్లింత్ ఏరియా 2054 చ.అ.లు) స్థలం మరియు మూడు అంతస్తుల నివాసయోగ్యమైన భవనం శ్రీ గ్రంధిసాల వెంకట వర ప్రసాద్ గుప్త, తండ్రి. రామ లక్ష్మయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : కొలిపాకుల వెంకట రామయ్య గారి ఇల్లు, దక్షిణం : రోడ్డు, పడమర : పూసల లింగయ్య గారి ఇల్లు, ఉత్తరం : రోడ్డు.

రిజర్వు ధర : రూ.80.25.000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.8.02.500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.81.000/-

ఆస్తి నెం.2 : ప్రకాశం జిల్లా, మార్కాపూర్, ఒంగోలు రోడ్డు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ప్లాట్ నెం.11, సర్వే నెం.1193/బి వద్ద గల 1086.74 చ.గ.లు విస్తీర్ణంలోని స్థలం మరియు ఇండస్ట్రియల్ భవనం శ్రీ గ్రంధిసాల వెంకట వర ప్రసాద్ గుప్త, తండ్రి. రామ లక్ష్మయ్య గారికి చెందినది.
హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.12, దక్షిణం : ప్రైవేట్ భూమి, పడమర : ప్లాట్ నెం.10, ఉత్తరం : ప్లాట్ నెం.7.

రిజర్వు ధర : రూ.35.96.000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3.59.600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.40.000/-

ఆస్తి నెం.3 : ప్రకాశం జిల్లా, మార్కాపూర్, ఒంగోలు రోడ్డు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, వరలక్ష్మి స్లేట్ ఇండస్ట్రీ ప్రక్కనే, సర్వే నెం.1176 వద్ద గల 2150.25 చ.గ.లు విస్తీర్ణంలోని ఖాళీ ఇండస్ట్రియల్ స్థలం శ్రీ గ్రంధిసాల వెంకట వర ప్రసాద్ గుప్త, తండ్రి. రామ లక్ష్మయ్య గారికి చెందినది. (రిజిస్టర్డ్ అమ్మకం డీడ్ దస్తావేజు నెం.1728, 1729, 1730, 1731, 1732, 1733, 1734, 1735 మరియు 1736/2003, తేది.12.12.2003 మరియు దస్తావేజు నెం.0075/2004, తేది.23.01.2004 మరియు 0076/2004, తేది.23.01.2004 ప్రకారం) హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : [illegible] రెడ్డి గార్ల ప్లాట్లు, పడమర : జి.వి.వి ప్రసాద్ గుప్త యొక్క ప్లాట్ నెం.11 మరియు ఇతరుల యొక్క ప్లాట్ నెం.12, ఉత్తరం : రోడ్డు.

రిజర్వు ధర : రూ.80.01.000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.8.00.100/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.81.000/-

(మిగతా VIవ పేజీలో)

ప్రతి ఇంటికి నీరు సరఫరా చేయాలి


ఆరోగ్య శ్రీ కార్డులతో ప్రజాప్రతినిధులు, అధికారులు

దొనకొండ: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామాల్లో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించాలని ఎంపీపీ బోరిగొర్ల ఉషామురళి తెలిపారు.. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ వచ్చే నెల నుంచి ఎండలు తీవ్రంగా ఉంటాయని, నీటికి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. జగనన్న ప్రభుత్వంలో పాడి పంటలు సమృద్ధిగా ఈ ఏడాది పండాయని, ఆయన పాలనలో నవరత్నాల ద్వారా లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని, మళ్లీ మనమందరం కలిసికట్టుగా పని చేసి జగనన్నను ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధుసూదన్‌రావు మాట్లాడుతూ మండలంలో జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి నీరు అందించే ఉద్దేశంతో రూ.55 కోట్లు మంజూరయ్యాయన్నారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా శనివారం రాత్రికి సాగర్ కాలవ ద్వారా నీరు సరఫరా అవుతాయని, సమ్మర్ స్టోరేజీలకు నీరు నింపి తాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు. ఎంపీడీఓ వి.వసంతరావు నాయక్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఉచితంగా బోర్లు వేస్తోందని, ఉపాధి పనుల ద్వారా కుంటలు ఏర్పాటు చేసి నీటి సామర్థ్యం పెంచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. వైద్యాధికారి ఎం.సునీత మాట్లాడుతూ గతంలో ఆరోగ్యశ్రీ కింద రూ.5 లక్షలు మంజూరవగా నేడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ.25 లక్షల వరకు ఆరోగ్య శ్రీ వర్తించేలా చేశారన్నారు. వచ్చే నెల నుంచి గ్రామాల్లో ఉపాధి పనులు చేపడతామని ఏపీఓ దేవయ్య తెలిపారు. స్థానిక బ్రహ్మారావుపేటలో వీధిలైట్లు లేక చీకటిగా ఉందని పంచాయతీ అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు గుంట అమ్మాజీ అజయ్ సభ దృష్టికి తీసుకురాగా స్పందించిన సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యతో వీధిలైట్లు లేని మాట వాస్తవమేనని, విద్యుత్ అధికారులు త్వరలో సమస్య తీరుస్తారని, వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని సర్పంచ్ తెలిపారు. సమావేశానికి రాని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ హెచ్చరించారు. అనంతరం ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేశారు. తహసీల్దార్ ఎం.సువర్ణ, ఎంఈఓ ఎస్.సాంబశివరావు, సీడీపీఓ భారతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం.. ఇద్దరి అరెస్టు

మార్కాపురం: హైదరాబాద్, బెంగళూరు నుంచి వస్తున్న ప్రైవేటు బస్సుల్లో సోదాలు నిర్వహించి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యాన్ని తెస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి వారి నుంచి 16 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ రాగమయి తెలిపారు. శనివారం ఉదయం బస్సుల్లో జరిగిన తనిఖీల్లో హైదరాబాద్ నుంచి వచ్చిన వ్యక్తి వద్ద 2 ఫుల్ బాటిల్స్, 2 హాఫ్ బాటిల్స్, 1 క్వార్టర్ బాటిల్, బెంగళూరు నుంచి వచ్చిన వ్యక్తి వద్ద నుంచి 11 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మార్కాపురానికి చెందిన వెంకటేశ్వర్లు, కనిగిరికి చెందిన రోశయ్యలను అరెస్టు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్సై పద్మజ, సిబ్బంది జీవీ పాల్గొన్నారు.


నిందితులను చూపుతున్న సెబ్ సీఐ రాగమయి

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

మార్కాపురం: సంక్రాంతి అంటే గుర్తుచ్చేది పల్లెలే.. సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీరూపంగా గ్రామాల్లో సంక్రాంతి వాతావరణం కనిపిస్తోంది. తెల్లవారు జామునే హరిదాసుల కీర్తనలు, ఇంటి ముందు ముగ్గులు వేసే మహిళలు, మరో వైపు చలి మంట కాచుకునే చిన్నారులు, ఉదయం 8 గంటల వరకూ గంగిరెద్దుల విన్యాసాలు, సాయంత్రం 4 గంటల నుంచి గాలిపటాలు ఎగురవేసే పిల్లలు, రాత్రి 7 గంటల నుంచి 11 గంటల వరకూ డూడూ బసవన్నల సందడి ఇవీ.. పల్లెల్లో కనిపించే దృశ్యాలు. పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో పండగ వాతావరణం కనిపిస్తోంది. ప్రధానంగా అటవీ సమీప గ్రామాల్లో సంక్రాంతి పండగ ఉత్సాహం తెలుస్తోంది. మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల్లోని పలు గ్రామాల్లో సంక్రాంతి పండగ వాతావరణం వచ్చింది. మూడు రోజులు జరుపుకునే సంక్రాంతిని పెద్ద పండగ అని కూడా పిలుస్తుంటారు. ప్రతి ఒక్కరికి ఈ పండగలో భాగస్వామ్యం ఉంటుంది. రైతులు, మహిళలు, చిన్నారులు ఇలా ఒక్కటేమిటి అందరూ ఆనందంతో జరుపుకునే పండగ సంక్రాంతి. మొదటి రోజు భోగి, రెండో రోజు సంక్రాంతి, మూడో రోజు కనుమగా జరుపుకుంటారు.

కొనకనమిట్ల: పండగొచ్చెనమ్మా.. సంక్రాంతి వచ్చిందే తుమ్మెద.. అంటూ సంక్రాంతి పండగను ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు.. భోగిమంటలకు కావాల్సిన వాటిని సేకరించడంలో ప్రజలు నిమగ్నమయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పొలాల్లో దొరికే తాటాకు, గురుగు మండలు, రేగికంప మొదలైన వాటిని భోగి మంటలకు సిద్ధం చేసుకుని ఆదివారం తెల్లవారు జామున మంటలు వేసి ఇళ్ల ముంగిట రంగవల్లికలతో సంక్రాంతి పండగకు స్వాగతం తెలపనున్నారు. భోగి పండగ రోజు తెల్లవారు జామున లేచి పిల్లలు పెద్ద పెద్ద మంటలు వేసి ఎవరు పెద్ద మంట వేస్తే వారు గర్వంగా ఫీలవుతారు. ఇక మహిళలు పిండి వంటలు తయారు చేశారు. శనివారం రైతులు తమ పొలాలకు పొలి పోకుండా పొలికొమ్ములు (జిల్లేడు) వేశారు. పండుగ నెలపెట్టినప్పటి నుంచి మహిళలు తమ ఇండ్ల ముంగిట రంగురంగుల ముగ్గులను వేసి గొబ్బెమ్మలు పెట్టడంతో గ్రామాల్లోని వీధులన్నీ ముగ్గులతో దర్శినమిస్తుండటంతో పాటు అక్కడక్కడా హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలతో సంక్రాంతి సందడి నెలకొంది. సంక్రాంతి వ్యవసాయ ఆధారిత పండగ. ఇప్పటి వరకు పండించిన పంటలు ఇళ్లకు చేరాయి. దీంతో గృహాలను అలంకరిస్తారు. కొత్త బట్టలు కట్టుకుని గారెలు, అరిసెలు, పిండి వంటలతో ఇళ్లన్నీ షడ్రుచులతో నిండుతాయి. రైతన్నలు తమ ఎడ్లను అలంకరించి పూజలు చేస్తారు.


హరిదాసుడు


కొనకనమిట్ల: భోగి మంటలకు తాటాకు సేకరణ

కరాటే విద్యార్థుల విజయోత్సవ ర్యాలీ


విజయోత్సవ ర్యాలీకి హాజరైన విద్యార్థులు, కరాటే మాస్టర్లు

మార్కాపురం: ఇటీవల రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థుల విజయోత్సవ ర్యాలీ శనివారం సాయంత్రం మార్కాపురం పట్టణంలో జరిగింది. ఎంఎస్ స్పోర్ట్స్ కరాటే స్వే మార్షల్ ఆర్ట్స్ స్కూల్ విద్యార్థులు పోటీల్లో పాల్గొని 8 గోల్డ్ మెడల్స్ సాధించినట్లు కరాటే మాస్టర్లు శ్రీనివాసరెడ్డి, తోట ప్రసాద్ తెలిపారు. గతేడాది సౌత్‌జోన్ చాంపియన్ షిప్‌లో కూడా గోల్డు మెడల్స్ సాధించిన విద్యార్థులు కూడా ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో విద్యార్థుల కరాటే ప్రదర్శన ఆకట్టుకుంది. ర్యాలీలో గోల్డు మెడల్స్ సాధించిన హుస్సేన్‌బాషా, యాసిన్‌బాషా, జోయా సిద్ధికీ, ముష్కాన్, షాకీల్, భార్గవ్, శివ, జస్వంత్‌రెడ్డి, తేజ పాల్గొన్నారు.

పీపీల రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా బాలూనాయక్



మార్కాపురం: గుంటూరులో శుక్రవారం రాత్రి జరిగిన ఏపీ టెన్యూర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ అసోసియేషన్ సమావేశంలో మార్కాపురంలోని ఆరో అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలూనాయక్‌ను రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం నాయక్‌ను పలువురు న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ అభినందించారు.

ఇన్‌చార్జి చంద్రశేఖర్‌కు ఘన స్వాగతం


పెద్దారవీడు: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న చంద్రశేఖర్

- భారీ గజమాలతో స్వాగతం పలికిన వైఎస్సార్ సీపీ కార్యకర్తలు

పెద్దారవీడు: వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్‌కు నియోజకవర్గంలో శనివారం ఘన స్వాగతం లభించింది. మార్కాపురంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి యర్రగొండపాలెం బయల్దేరిన ఆయనకు నియోజకవర్గంలోని దేవరాజుగట్టులో కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. భారీ ర్యాలీ నిర్వహించి హనుమాన్ జంక్షన్ కుంటలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏపీ ఇరిగేషన్ డైరెక్టర్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు దుగ్గెంపూడి వెంకటరెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు తోకల ఆలయ్య యాదవ్, సర్పంచ్‌లు పాలగిరి రామాంజనేయరెడ్డి, గుద్దెపోగు రమేష్, మూల రమణారెడ్డి, నాయకులు వెన్నా శివ కృష్ణారెడ్డి, గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఒద్దుల లక్ష్మీరెడ్డి, కొంటి నాగార్జునరెడ్డి, షేక్ బుజ్జి, బట్టగిరి రమణారెడ్డి, దుగ్గెంపూడి కొండారెడ్డి, సర్పంచులు,ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భవనం నుంచి జారిపడి విద్యార్థి మృతి


శివ (ఫైల్)

దర్శి: ఆడుకుంటున్న బాలుడు నాలుగు అంతస్తుల భవనం నుంచి జారి పడి మృతి చెందిన సంఘటన హైదరాబాదులోని నాగోల్‌లో శనివారం చోటుచేసుకుంది. బండివెలిగండ్ల గ్రామానికి చెందిన కొంకాల వెంకటేశ్వర్లు కుమారుడు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. బండివెలిగండ్లకు చెందిన కొంకాల వెంకటేశ్వర్లు, మల్లేశ్వరి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడున్నారు. వీరు బతుకు దెరువు కోసం బెల్దారీ పనులు చేసేందుకు హైదరాబాదు వలస వెళ్లారు. వీరి కుమారుడు శివ (14)నాగోల్ లోని ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. శనివారం మధ్యాహ్నం సమయంలో గాలిపటం ఎగరవేయటానికి నాలుగు అంతస్తుల భవనం ఎక్కి ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని స్వగ్రామం బండి వెలిగండ్ల శనివారం తీసుకురాబోగా.. రాష్ట్ర సరిహద్దులో తెలంగాణ పోలీసులు అడ్డుకుని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అప్పగిస్తామని చెప్పారు. కుటుంబ సభ్యులు సోకసంద్రంలో మునిగిపోయారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లో అగ్నిప్రమాదం


మంటలకు దగ్ధమవుతున్న ఫ్యాక్టరీ

కురిచేడు: మండలంలోని ముష్టగంగవరం గ్రామ పంచాయతీ పరిధి బలరాం క్యాంపు పక్కన ఉన్న ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో శనివారం రాత్రి అగ్నికి ఆహుతైంది. వినుకొండ అగ్నిమాపక అధికారి బి.నాగేశ్వరరావు అందించిన సమాచారం ప్రకారం.. రాత్రి 6-7 గంటల మధ్య విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగినట్లు అక్కడ పనిచేసే సిబ్బంది తెలిపారన్నారు. అప్పటి నుంచి రాత్రి 11 గంటల వరకు మంటలు చెలరేగుతూ సుమారు 8 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, గోడౌన్ కాలి బూడిదైంది. వినుకొండ, యర్రగొండపాలెం అగ్నిమాపక వాహనాలు వచ్చి మంటలను అదుపు చేశాయి. నష్టం అంచానా వేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మనస్పర్థలకు నిండు జీవితాలు బలి

- భార్యను హత్య చేసి భర్త ఆత్మహత్య

పుల్లలచెరువు: కుటుంబంలో భార్యభర్తల మధ్య మనస్పర్థలతో రెండు నిండు జీవితాలు బలయ్యాయి. వివరాల్లోకి వెళితే..పుల్లలచెరువు మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన నారు వెంకటేశ్వరెడ్డి(32) జేసీబీలో డ్రైవర్‌గా పని చేస్తూ బేస్తవారిపేట మండలం అగ్రహారానికి చెందిన బీఎస్ఎఫ్‌లో పనిచేస్తున్న జ్యోతిని(27) రెండేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. ఏడాదిగా వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల సెలవులు రావడంతో మృతురాలు జ్యోతి సొంత గ్రామానికి రావడంతో వెంకటేశ్వరరెడ్డి కుటుంబసభ్యులు, గ్రామంలోని పెద్ద మనుషుల మధ్య పంచాయితీ చేసి ఎటువంటి ఇబ్బందులు రావని మృతురాలికి నచ్చచెప్పి శుక్రవారం స్వగ్రామమైన నాయుడుపాలెం వచ్చారు. శనివారం ఉదయం మృతుడి తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లడంతో వెంకటేశ్వరరెడ్డి ఇదే అదునుగా భావించి భార్య జ్యోతిని రాడ్ కొట్టి హత్య చేశాడు. తర్వాత ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. సాయంత్రం పనులకు వెళ్లి ఇంటికి వచ్చిన మృతుడి తండ్రి మృతదేహాలను చూసి బోరున విలపించి కుటుంబసభ్యులకు తెలియజేశాడు. కాగా మృతునికి గతంలో వివాహం కాగా విడాకులు తీసుకున్నాడు. గతంలో జ్యోతి పనిచేసే ప్రాంతానికి వెళ్లి గొడవ చేశాడని, పలుమార్లు ఆత్మహత్యకు ప్రయత్నం చేశాడని మృతురాలి కుటుంబసభ్యులుతెలిపారు. తహసీల్దార్ దాసు, ఎస్సై శ్రీహరి సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాలను పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


మంచంపై పడి ఉన్న మృతదేహాలు

(IVవ పేజీ తరువాయి)

6) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) శ్రీ కొనతం వెంకట రమణ రెడ్డి, తండ్రి. చెన్నా రెడ్డి, డి.నెం.1-203-ఎ-174-బి1, విద్యానగర్, మార్కాపూర్, ప్రకాశం జిల్లా-523316. 2) శ్రీమతి కొనతం రాజేశ్వరి, భర్త. వెంకట రమణ రెడ్డి, డి.నెం.1-203-ఎ-174-బి1, విద్యానగర్, మార్కాపూర్, ప్రకాశం జిల్లా-523316. 3) శ్రీ కుంచూరు వెంకట హనుమంత రెడ్డి, తండ్రి. వెంకటేశ్వర రెడ్డి, గొట్టిపడియ, మార్కాపూర్, ప్రకాశం జిల్లా-523329.
బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ. 15,68,940/- (అక్షరాల పదిహేను లక్షల అరవై ఎనిమిది వేల తొమ్మిది వందల నలభై రూపాయలు మాత్రమే) వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు ఖర్చులతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు
ప్రకాశం జిల్లా, మార్కాపూర్, ఎపిని టీసి కాలనీ, డోర్ నెం.1-203-ఎ-26 దగ్గర, సర్వే నెం.486/1 పట్టి గల మొత్తం 1577.80 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలంలోని 19.42 చ॥గ॥ల అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో గల కామన్ ఏరియా మరియు ప్లింత్ ఏరియాలతో కలిపి బిల్టప్ ఏరియా 1250.00 చ॥అ॥ లలోని వద్దపల్లి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్, బి-బ్లాక్, గ్రౌండ్ ఫ్లోర్ నందు నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.103 తో ఉన్న శ్రీ కొనతం వెంకట రమణ రెడ్డి, తండ్రి. చెన్నా రెడ్డి గారికి చెందినది.
స్థలం యొక్క హద్దులు : ఉత్తరం : 30 అ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : సర్వే నెం.486/2 లోని పేరూరి శ్రీనివాస్ గారి భూమి, దక్షిణం : సర్వే నెం.486/1 లోని బొంటల బాల ప్రసాద్ సింగ్ & ఇతరుల యొక్క భూమి, పడమర : సర్వే నెం.486/1 లోని షేక్ మహమ్మద్ షరీఫ్ గారి భూమి. ఫ్లాట్ నెం.103 యొక్క హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్.
రిజర్వు ధర : రూ.16,83,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,68,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.17,000/-

కందుకూరు-2 బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ కె గోపన్న సంప్రదించవలసిన ఫోన్ నెం.8500055833/7780606021

7) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) మెస్సర్స్ బత్తిన బ్యాగ్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి బత్తిని ప్రసన్న, భర్త. బి. అలోక్ బాబు, సర్వే నెం.234, కనిగిరి రోడ్డు, కందుకూరు, ప్రకాశం జిల్లా. 2) శ్రీమతి బత్తిని ప్రసన్న, భర్త. బి. అలోక్ బాబు, 1-21-3, అనంత సాగరం, కందుకూరు, ప్రకాశం జిల్లా-523105. 3) శ్రీ బత్తిని అలోక్ బాబు, తండ్రి. బి. నరసింగరావు, 1-21-3, అనంత సాగరం, కందుకూరు, ప్రకాశం జిల్లా-523105. 4) శ్రీ పోలనేని కోటేశ్వర రావు, తండ్రి. బ్రహ్మయ్య, 1-121, నారిశెట్టి వారి పాలెం, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా-523105.
బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ. 18,79,160/- (అక్షరాల పద్దెనిమిది లక్షల డెబ్బై తొమ్మిది వేల నూట అరవై రూపాయలు మాత్రమే) వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు ఖర్చులతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు మండలం, అనంత సాగరం గ్రామం, సర్వే నెం.172, అసెస్‌మెంట్ నెం.178, డి.నెం.1-21-3 వద్ద ఉన్న 240 చ॥గ॥ల మరియు అందుగల భవనము 878 చ॥అ॥లు (ప్లాను ప్రకారం) యావత్తు ఆస్తి శ్రీ బత్తిని అలోక్ బాబు, తండ్రి. బి. నరసింగరావు గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : ఉమ్మడి దారి, తూర్పు : ఉన్నం మాలకొండయ్య గారి ఇంటి ప్రహరీ గోడ, దక్షిణం : బత్తిన మాల్యాద్రి గారి స్థలం, పడమర : పంచాయితీ రోడ్.
రిజర్వు ధర : రూ.22,46,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,24,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.23,000/-

8) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) మెస్సర్స్ రాధాకృష్ణ ఫర్నీచర్ మ్యానుఫ్యాక్చరింగ్, ప్రొప్రయిటర్ : శ్రీ కుమ్మర శ్రీనివాసులు, మెయిన్ రోడ్డు, అనంతసాగరం (గ్రా), కందుకూరు (మం), ప్రకాశం జిల్లా-523105. 2) శ్రీ కుమ్మర శ్రీనివాసులు, తండ్రి. కుమ్మర నారయ్య, పాత ఉప్పలూరు గ్రామం, వింజమూరు పోస్ట్, కొండాపురం మండలం, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా. 3) శ్రీ వేగ కోటేశ్వర రావు, తండ్రి. వెంకట కృష్ణయ్య, ఇ.నం.19-2-99, కాకినాడు వారి వీధి, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా-523105.
బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ.16,10,299/- (అక్షరాల పదిహేను లక్షల పది వేల రెండు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు ఖర్చులతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, యూరా పట్టిపాలెం, వార్డు నెం.16, బ్లాక్ నెం.6, సర్వే నెం. 886/1ఎ1ఎ2ఎ1లో, డి.నెం.16-6-98లో ఉన్న 64.11 చ॥గ॥ల నివాస స్థలం యావత్తు ఆస్తి శ్రీ కుమ్మర శ్రీనివాసులు గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : వి.చిన్న యల్లమంద గారి ఏసిసి ఇంటి గోడ-38.6 అ॥, దక్షిణం : శోభల కృష్ణ రావు గారి ఇంటి గోడ-38.6 అ॥, తూర్పు : జ బాల ఆంజనేయులు గారి స్థలం-15 అ॥, పడమర : మున్సిపాలిటీ రోడ్.
రిజర్వు ధర : రూ.7,80,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.78,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.8,000/-

9) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) శ్రీ యెండ్లూరి నరసింహం, తండ్రి.శేషయ్య, విక్కిరాలపేట గ్రామం, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా-523105. 2) శ్రీ మన్నం శ్రీనివాసులు, తండ్రి. నారాయణ, విక్కిరాలపేట గ్రామం, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, ప్రకాశం జిల్లా-523105. 3) శ్రీ యెండ్లూరి శ్రీనివాసులు, తండ్రి. నరసింహం, విక్కిరాలపేట గ్రామం. కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా-523105.
బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ. 17,08,881/- (అక్షరాల పదిహేడు లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు ఖర్చులతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా-523105, కందుకూరు మండలం, విక్కిరాలపేట గ్రామము పొన్నపోలేరమ్మ గుడి దగ్గర, వార్డు నెం.6 లో గల పట్టా నెం.84 ప్రకారం, సర్వే నెం.185 వద్ద ఉన్న 312 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస భూమి & అందలి క్రింది అంతస్తు-1572 చ॥అ॥లు & మొదటి అంతస్తు 1572 చ॥అ॥లుతో గల ఆర్.సి.సి. రూఫ్ భవనము ఆస్తి హద్దులు : తూర్పు : గల్లా బ్రహ్మయ్య యొక్క స్థలం, పడమర : గవర్నమెంటు డొంక, ఉత్తరం : దారి, దక్షిణం : యెండ్లూరి నరసింహం మరియు ఇతరుల యొక్క ఉమ్మడి భూమి.
రిజర్వు ధర : రూ.27,15,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,71,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.28,000/-

10) ఋణగ్రహీత/తనఖాదారులు : 1) శ్రీ నల్లమల్లి విజయకుమార్, తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం.1-8-73. వాసవి నగర్, కందుకూరు. ప్రకాశం జిల్లా-523105.
సహ-ఋణగ్రహీత: 2) శ్రీమతి నల్లమల్లి వెంకట సుజాత, భర్త : నల్లమల్లి విజయకుమార్, డి.నెం.1-8-73, వాసవి నగర్, కందుకూరు, ప్రకాశం జిల్లా-523105.
హామీదారుడు: 3) శ్రీ రాజేష్ దంద్యాల, తండ్రి: లక్ష్మీ నారాయణ, డి.నెం.15-4-15, పెద్ద బజారు, వినాయక గుడి ప్రక్కన, కందుకూరు, ప్రకాశం జిల్లా.
బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ.24,07,068/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఏడు వేల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు ఖర్చులతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు :ప్రకాశం జిల్లా, కందుకూరు, ఓవి రోడ్డు, హెచ్‌పి పెట్రోల్ బంక్ యొక్క వెనుక వైపు ఏరియా, ఓవి రోడ్డు ఏరియా, ప్లాట్ నెం.8, మహాదేవపురం గ్రామ సర్వే నెం.505/2 వద్ద సాయి గ్రూప్ హౌస్ నందు 1వ అంతస్తులోని 970 చ॥అ॥ల విస్తీర్ణం గల భూమి నందు ఫ్లాట్ నెం.103 యొక్క యావత్తు ఆస్తికి ఐటమ్ నెం.1: ఫ్లాట్ నెం.102 యొక్క కార్పెట్ ఏరియా-789 చ॥అ॥లకు హద్దులు : ఉత్తరం : 4 అ॥ల ఉమ్మడి వరండా, తూర్పు : ఫ్లాట్ నెం.103, దక్షిణం : ఓపెన్ టు స్కై పడమర : ఫ్లాట్ నెం.101. ఐటమ్ నెం.2: (అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా గల మొత్తం స్థలం 400 చ॥గ॥లకు హద్దులు : ఉత్తరం : 18 అ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : ఫ్లాట్ నెం.14, దక్షిణం : గడ్డమనేని సుబ్బారావు గారి స్థలం పడమర : 16 అ॥ల వెడల్పు రోడ్డు.
రిజర్వు ధర : రూ.7,00,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.70,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.7,000/-

11) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) శ్రీ గొర్రెపాటి పూర్ణ చంద్ర శేఖర్ రెడ్డి, తండ్రి: కోటి రెడ్డి, డి.నెం.3-50ఎ, లింగసముద్రం గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా 2) శ్రీమతి గొర్రెపాటి అరుణకుమారి, భర్త: శ్రీ గొర్రెపాటి పూర్ణ చంద్ర శేఖర్ రెడ్డి, డి.నెం.3-50ఎ, లింగసముద్రం గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా
బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ. 28,61,544/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల అరవై ఒక్క వేల ఐదు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు ఖర్చులతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు, ఓవి రోడ్డు, హెచ్‌పి పెట్రోల్ బంక్ యొక్క వెనుక వైపు ఏరియా, ఓవి రోడ్డు ఏరియా, ప్లాట్ నెం.8, మహాదేవపురం పంచాయితీ సర్వే నెం.505/2 వద్ద సాయి గ్రూప్ హౌస్ నందు 2వ అంతస్తులోని 970 చ॥అ॥ల విస్తీర్ణం గల ఫ్లాట్ నెం.201, కార్ పార్కింగ్ ఏరియాతో సహా యావత్తు ఆస్తికి హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం.202, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం: 3 అ॥ల వెడల్పు ఉమ్మడి వరండా, పడమర : ఓపెన్ టు స్కై.
రిజర్వు ధర : రూ.6,00,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.60,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.6,000/-

12) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస మోడరన్ రైస్‌మిల్, ప్రొప్రయిటర్ : ఉన్నం శ్రీనివాసరావు, డి.నెం.7-7-73, 12వ వార్డు, పామూరు పల్లిపాలెం, టి సి కాలనీ దగ్గర, కందుకూరు ప్రకాశం జిల్లా-523105. 2) శ్రీ ఉన్నం శ్రీనివాసరావు. తండ్రి : సుబ్బారావు, పామూరు పల్లిపాలెం, కందుకూరు-523105. 3) శ్రీ ఇంటూరి వెంకటేశ్వర్లు, తండ్రి : పర్వతాలు, కందుకూరు, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా.
బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ. 89,93,160/- (అక్షరాల ఎనభై తొమ్మిది లక్షల తొంభై మూడు వేల నూట అరవై రూపాయలు మాత్రమే) వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు ఖర్చులతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : కందుకూరు మున్సిపాలిటీ, టి సి కాలనీ దగ్గర, 8వ వార్డు, డి.నెం.7-3-73, సర్వే నెం.756 & 756 లో పారిశ్రామిక భూమి & రైస్‌మిల్ భవనంతో కలిపి ఉన్న వరండా, మిల్ హాల్, ఆఫీస్ రూమ్ & స్టోర్ రూమ్ యొక్క మొత్తము ప్లింత్ ఏరియా 2620 చ॥అ॥ల గోడౌన్ ఏసి షీట్ రూఫ్ 2475 చ॥అ॥లు, ఆఫీస్ రూమ్ -145 చ॥అ॥లు) యావత్తు ఆస్తి శ్రీ ఉన్నం శ్రీనివాసరావు తండ్రి : సుబ్బారావు గారికి చెందినది. హద్దులు: తూర్పు: రాతి వెంకటేశ్వరరావు గారి భూమి. దక్షిణం : నడక దారి. పడమర : కంచర్ల సుబ్బారావు మరియు ఇతరుల యొక్క భూమి ఉత్తరం : కాకుమాని మాల్యాద్రి మరియు కాకుమాని నాగేశ్వరరావు గార్ల యొక్క భూమి.
రిజర్వు ధర : రూ.90,69,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.9,06,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.91,000/-

టంగుటూరు -1 బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ శేఖర్ శుక్ల సంప్రదించవలసిన ఫోన్ నెం.8009719319

13) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1. శ్రీ దాసరి సుధాకర్ రెడ్డి, తండ్రి : రమణా రెడ్డి, ఫ్లాట్ నెం.609, డి.నెం.37-1-1/282(8), ఇంద్రాణి అపార్ట్‌మెంట్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, ప్రకాశం జిల్లా. 2. శ్రీ వనపర్తి శేషారెడ్డి, తండ్రి: సుందర రామిరెడ్డి, 52/1, తూనాడు గ్రామం, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా.
బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ.25,96,084/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల తొంభై ఆరు వేల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు ఖర్చులతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, అన్నవరప్పాడు, 6వ వార్డు, 4వ బ్లాక్, డి.నెం.37-1-1/282(8) చిరునామాతో ఉన్న అన్నవరప్పాడు సర్వే నెం.లు.61/4, 50/3 మరియు 61/1 వద్ద మొత్తము 1264 చ॥గ॥లు లేదా 1056.8 చ॥మీ॥ విస్తీర్ణం గల స్థలము నందలి అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 39.5 చ॥గ॥ లేదా 33 చ॥మీ॥లతో ఉన్న స్థలము నందు నిర్మించబడిన "ఇంద్రాణి అపార్టుమెంట్" యొక్క మొదటి అంతస్తులో గల ఆర్‌సిసి నిర్మాణము నివాస ఫ్లాట్ నెం.609 యొక్క విస్తీర్ణం 1100 చ॥అ॥లు, ఉమ్మడి ఏరియాతో కలిపి యున్న యావత్తు ఆస్తి శ్రీ దాసరి సుధాకర రెడ్డి, తండ్రి : రమణా రెడ్డి గారికి చెందినది. హద్దులు: తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : 8 అ॥ల వెడల్పు వరండా, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఫ్లాట్ నెం.610.
రిజర్వు ధర : రూ.17,60,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,76,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

ఈ-వేలం తేది మరియు సమయం : 31-01-2024, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు మరియు అమ్మకం నియమనిబంధనల కొరకు చూడండి.
https://www.mstcecommerce.com/auctionhome.ibapi/index.jsp మరియు "లాగిన్ మరియు రిజిస్ట్రేషన్ కొరకు బయర్ గైడ్" ను క్లిక్ చేయండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) / రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం
ఈ నోటీసు ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

ప్రదేశం : ఒంగోలు, తేది : 09.01.2024 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు
ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523 001

స్వాధీనత ప్రకటన
(రూల్ 8(1)) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులకు డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన బకాయిలను మరియు తదుపరి వడ్డీని చెల్లించమని కోరడమైనది.
సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీతలు / హామీదారులు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ తెలిపిన తేదీ.11.01.2024న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.
ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.
ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎవరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తితో జరిపే ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం వడ్డీ & ఖర్చులతో సహా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

రావినూతల బ్రాంచ్. ఫోన్ నెం. : 90106 99165

1 ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1. శ్రీ బట్టి రమేష్ బాబు (ఋణగ్రహీత), తండ్రి : శ్రీ సుబ్బయ్య, పమిడిపాడు గ్రామం, డి.నెం.10-65, అంబేద్కర్ విగ్రహం దగ్గర, కొరిసపాడు మండలం, ప్రకాశం జిల్లా-523 213. 2. శ్రీమతి బట్టి పెర్సి రాణి (హామీదారు), భర్త : శ్రీ బట్టి రమేష్ బాబు, పమిడిపాడు గ్రామం, డి.నెం.10-65, అంబేద్కర్ విగ్రహం దగ్గర, కొరిసపాడు మండలం, ప్రకాశం జిల్లా-523 213.
డిమాండ్ నోటీసు తేది : 03-12-2022 స్వాధీనత తేది : 11-01-2024
బకాయి మొత్తం : రూ.3,31,805.05/- (అక్షరాలా మూడు లక్షల ముప్పై ఒక్క వేల ఎనిమిది వందల ఐదు రూపాయల ఐదు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, కొరిసపాడు మండలం, పమిడిపాడు గ్రామం, సర్వే నెం.763/1లో 341.30 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి నందు 957 చ॥అ॥లు ప్లింత్ ఏరియా నందు ఉన్న రెసిడెన్షియల్ భవనము యావత్తు ఆస్తి శ్రీ బట్టి రమేష్ బాబు గారికి చెందినది. హద్దులు: ఉత్తరం : పాలపర్తి నల్లా అంకయ్య గారికి చెందిన ఆస్తి కొంతమేర & రేపూరి రవీంద్ర గారికి చెందిన ఆస్తి కొంతమేర, తూర్పు : బట్టి వెంకటేశ్వర్లు గారికి చెందిన ఆస్తి, దక్షిణం : రేపూరి సారా రాజ కుమారి గారికి చెందిన ఆస్తి, పడమర : రోడ్.

బి. నిడమనూరు బ్రాంచ్. ఫోన్ నెం. : 99668 12554

2 ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1. శ్రీమతి ఈమని కోటేశ్వరమ్మ (ఋణగ్రహీత), భర్త : సుబ్బారెడ్డి, డి.నెం.3-122, బి నిడమనూరు గ్రామం, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా-523183. 2. శ్రీ ఈమని సుబ్బారెడ్డి (సహ-ఋణగ్రహీత), తండ్రి : వీరారెడ్డి, డి.నెం.3-122, బి నిడమనూరు గ్రామం, నాగులుప్పలపాడుమండలం, ప్రకాశం జిల్లా-523183. 3. శ్రీ ఇంకొల్లు మధుసుదనరెడ్డి (సహ-పూచీదారు), తండ్రి : వెంకట రామిరెడ్డి, డి.నెం.3-122, బి నిడమనూరు గ్రామం, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా-523183.
4. శ్రీ ఐదే రామసుబ్బారెడ్డి (హామీదారు), తండ్రి : ఐదే జయరామిరెడ్డి, బి నిడమనూరు, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా-523183.
డిమాండ్ నోటీసు తేది : 03-06-2023 స్వాధీనత తేది : 11-01-2024
బకాయి మొత్తం : రూ. 11,55,057.65 (అక్షరాలా పదకొండు లక్షల యాభై ఐదు వేల యాభై ఏడు రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం, బి నిడమనూరు గ్రామం, డోర్ నెం.3-123 దగ్గర, సర్వే నెం. 440/2 లో 129.00 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి మరియు నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీమతి ఈమని కోటేశ్వరమ్మ, భర్త : సుబ్బారెడ్డి గారికి చెందినది. హద్దులు : తూర్పు : గుండా వెంకయ్య గారి స్థలం, పడమర : డొంక, ఉత్తరం : గోలి ముత్యాలు గారి ఇల్లు, దక్షిణం : నందం రామారావు గారి ఇల్లు.

అద్దంకి బ్రాంచ్. ఫోన్ నెం. : 78935 35664

3 ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1. మెస్సర్స్ శ్రీ ప్రసన్నాంజనేయ ఫర్నిచర్ & వర్క్స్, ప్రొప్రైటర్: శ్రీ తోకచిచ్చు అనంత కోటంరాజు, ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా, అద్దంకి, బాపట్ల జిల్లా, పిన్ : 523201.
2. శ్రీ తోకచిచ్చు అనంత కోటంరాజు (ఋణగ్రహీత), డి.నెం.6/105/2, అద్దంకి, బాపట్ల జిల్లా, పిన్ : 523201.
3. శ్రీమతి తోకచిచ్చు అత్తమ్మ అలియాస్ అరుణ (హామీదారు), భర్త : హనుమంత రావు అలియాస్ హనుమంత రాజు, ఇంటి.నెం.1-135, బైటమంజులూరు, జె.పంగులూరు మండలం, బాపట్ల జిల్లా, పిన్ : 523261.
డిమాండ్ నోటీసు తేది : 05-06-2023 స్వాధీనత తేది : 11-01-2024
బకాయి మొత్తం : రూ.6,14,207.05/- (అక్షరాలా ఆరు లక్షల పద్నాలుగు వేల రెండు వందల ఏడు రూపాయల ఐదు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ.
స్థిరాస్తి వివరములు: (అద్దంకి ఎస్‌ఆర్‌ఓ పరిధిలో గల డాక్యుమెంట్ నెం.2011/2004, తేది.05.11.2004 ప్రకారం) బాపట్ల జిల్లా-523201, అద్దంకి నగర పంచాయితీ, పోతురాజు గుడి దగ్గర, భాగ్య నగర్, 1వ లేన్, ఉత్తర అద్దంకి సర్వే నెం.1091, సమీప డోర్ నెం.14-76 (పాత డి.నెం.14-70) వద్ద ఉన్న 242.00 చ॥గ॥ల ఖాళీ రెసిడెన్షియల్ స్థలం యావత్తు ఆస్తి శ్రీమతి తోకచిచ్చు అత్తమ్మ అలియాస్ అరుణ, భర్త : హనుమంత రావు అలియాస్ హనుమంత రాజు గారికి చెందినది. హద్దులు : తూర్పు : కల్లపు సుబ్బయ్య గారి ఆస్తికి మరియు ఈ ఆస్తికి మధ్యగల సొంత ప్రహరీ గోడ, పడమర : పంచాయితీ బజార్, ఉత్తరం : తోకచిచ్చు కోటం రాజు గారి ఆస్తి, దక్షిణం : యలవర్తి భైరవ స్వామి గారి ఆస్తి.

ప్రదేశం : 11.01.2024, ప్రదేశం : ఒంగోలు సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా